# తెదేపాది ప్రజాపక్షం: సీతారాం

నందిగాం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రజల పక్షాన పోరాడిన పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీయేనని మాజీ మంత్రి తమ్మినేని సీతారాం చెప్పారు. ఆదివారం తామరాపల్లిలో మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో సానుభూతికి ఓటువేస్తారో.. అభివృద్ధికి ఓటువేస్తారో ప్రజలే నిర్ణయిస్తారని, సానుభూతి కొద్దిరోజులే ఉంటుందని అభివృద్ధి కలకాలం ఉంటుందని తెలియజేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్యుడి నడ్డి విరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బ్లాక్ మార్కెట్ వ్యాపారస్థులకు కాంగ్రెస్ ప్రతినిధులు కొమ్ము కాస్తున్నారని, దానివల్ల నిత్యావసర సరకుల ధరలు పెరుగుతున్నాయని విమర్శించారు. ప్రరపాలోకి వెళ్లడం పీడకలని, ఇప్పుడు ఆపార్టీ అంపశయ్యపై ఉందన్నారు. కలమట వెంకటరమణ, సింతు సుధాకర్, అజయ్‌కుమార్, కృష్ణమూర్తి, బాలకృష్ణ, ప్రసాద్ తదితరులున్నారు.



తామరాపల్లిలో మాట్లాడుతున్న తమ్మినేని